క్లుప్తంగా

ఉర్సుకు హాజరుకావాలని డీఎస్పీకి ఆహ్వానం



డీఎస్పీ రవికి ఆహ్వానపత్రిక అందజేస్తున్న దర్గా నిర్వాహకుడు హుస్సేన్

అర్వపల్లి: అర్వపల్లి సమీపంలోని హజ్రత్ ఖాజా నసీరుద్దీన్‌బాబా దర్గా ఉర్సుకు హాజరు కావాలని కోరుతూ ఆ దర్గా నిర్వాహకుడు మహ్మద్ హుస్సేన్ సోమవారం సూర్యాపేట డీఎస్పీ రవికి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ నెల 29, 30 తేదీల్లో ఉత్సవాలు జరుగనున్నాయని తెలిపారు. కార్యక్రమంలో కోమటి సోమయ్య, పగిడిమర్రి రాంమ్మూర్తి పాల్గొన్నారు.

భూ సేకరణను పరిశీలించిన సూర్యాపేట ఆర్డీఓ



మాలిపురంలో రికార్డులు పరిశీలిస్తున్న ఆర్డీఓ వేణుమాధవరావు

తిరుమలగిరి (తుంగతుర్తి) : చొక్కారావు దేవాదుల రిజర్వాయర్ నుంచి కాల్వ తవ్వకానికి భూసేకరణను సోమవారం సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవరావు పరిశీలించారు. తిరుమలగిరి మండలం మాలిపురం గ్రామం నుంచి వెళుతున్న 11ఆర్ కాల్వ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ పనుల వివరాలు ఆయన తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ హరిప్రసాద్, ఇరిగేషన్ డీఈ శ్రీకాంత్‌శర్మ, ఈఈ కమలాకర్, ఆర్ఐ ముగ్దుంబాబా, సర్వేయర్ జోసఫ్ పాల్గొన్నారు.

బకాయి బిల్లులు చెల్లించాలి

అర్వపల్లి: విద్యుత్ బకాయి బిల్లులను చెల్లించాలని మండల విద్యుత్ ఏఈ వాస శ్రీకాంత్ వినియోగదారులను కోరారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ వ్యవసాయ బిల్లులతో పాటు గృహజ్యోతి పథకానికి సంబంధించిన బకాయి బిల్లులను చెల్లించి సంస్థ అభివృద్ధికి సహకరించాలన్నారు. బిల్లులు సకాలంలో చెల్లిస్తేనే నాణ్యమైన విద్యుత్ అందించడానికి అవకాశం ఉంటుందని చెప్పారు.

డీసీసీ అధ్యక్షుడికి కృతజ్ఞతలు



డీసీసీ అధ్యక్షుడు వెంకన్న యాదవ్‌ను సన్మానిస్తున్న అమృతమల్లు

మద్దిరాల : మండల పరిధిలోని పోలుమల్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పాక అమృతమల్లు తుంగతుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎంపికయ్యారు. తన ఎంపికకు సహకరించిన డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్‌ను సోమవారం అమృతమల్లు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలుమల్లు యాదవ్,రేట్నేని శ్రీనివాస్,పాలబిందెల శ్రీనివాస్,శ్యాంరెడ్డి పాల్గొన్నారు.

రాజిరెడ్డికి ఘన నివాళి

తుంగతుర్తి: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దాయం రాజిరెడ్డి పోరు మరువలేనిదని రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఝాన్సీరాజిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో దాయం రాజిరెడ్డి 46వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోత్ రాజారామ్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ చింత కుంట్ల వెంకన్న, కోట రామస్వామి, మల్లేశం నేత, వెంకన్న, అంజయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.

సూర్యాపేట జిల్లాలో మహిళా కమిషన్ సభ్యురాలి పర్యటన



మహిళా కమిషన్ సభ్యురాలు ఉమాదేవికి స్వాగతం పలుకుతున్న అధికారులు

సూర్యాపేట: రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ కొమ్ము ఉమాదేవియాదవ్ సోమవారం సూర్యాపేట జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా శిశుసంక్షేమ శాఖ అధికారి కె. నర్సింహారావుతో సఖి కేంద్రం, చిల్డ్రన్స్ హోం తనిఖీ చేశారు. అనంతరం చివ్వెంల మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, మహాత్మా జ్యోతి బాపూలే పాఠశాలను సందర్శించి మౌలిక సదుపాయాలను పరిశీలించారు. భోజనం నాణ్యతను పరిశీలించారు. కార్యక్రమంలో సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ హేమలత, జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ చైతన్య, ఐసీపీఎస్ శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా డ్రెయినేజీ వ్యవస్థ

- పల్లెల్లో ఇళ్ల మధ్యన పేరుకుపోతున్న మురుగు నీరు
- రోగాల బారిన పడుతున్న ప్రజలు
- మురుగు కాల్వలు నిర్మించాలని విజ్ఞప్తి

చివ్వెంల(సూర్యాపేట) : గ్రామాల్లో మురుగు సమస్య ప్రజలను పట్టిపిడిస్తోంది. ఇళ్లమధ్యనే మురుగు నిలిచి ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారింది. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆయా గ్రామాల్లో ప్రతీ సంవత్సరం డ్రెయినేజీ నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు ఖర్చు పెడుతున్నా.. నిర్వహణ సరిగా లేక పోవడంతో మురుగు వీధుల్లోనే దర్శనమిస్తోంది. పలు సందర్భాల్లో గ్రామాల్లో పర్యటించిన అధికారులు, ప్రజాప్రతినిధులను ప్రజలు డ్రెయినేజీ వ్యవస్థపై నిలదీస్తున్నారు. దీంతో అధికారులు స్పందించి సమస్యను త్వరలో పరిష్కారిస్తామని హామీ ఇచ్చి వెళ్లిపోతున్నారు. ఆ తర్వాత పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో ఏళ్ల తరబడి ప్రజలు దుర్వాసనతో పాటు దోమల బెడదతో ఇబ్బందులు ఎదుర్కొంటూ రోగాల బారిన పడుతున్నారు.



చివ్వెంల మండలం వట్టిఖమ్మంపహాడ్‌లో ఇళ్ల మధ్యన నిలిచిన మురుగునీరు

సమస్య ఎక్కడెక్కడంటే..

చివ్వెంల మండలంలోని వట్టిఖమ్మంపహాడ్, బద్యాతండా, పాశ్యానాయక్‌తండా, గుంజలూరు, జి.తిర్మలగిరి, వల్లభాపురం, తిమ్మాపురం, బి.చందుపట్ల, మొగ్గయ్యగూడెం, పులితండా, సేవాలాల్ తండా, జగనాతండా, పిల్లల జెగ్గుతండా మురుగు సమస్య తీవ్రంగా ప్రజలు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై మురుగు పారుతుండటంతో ఈగలు, దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. ఇప్పటికైనా అధికారుల స్పందించి గ్రామాల్లో మురుగు కాల్వల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

దుర్వాసనతో ఇబ్బందులు



గ్రామంలోని పలు వీధుల్లో మురుగు కాల్వలు సరిగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ఇళ్లమధ్యన మురుగు నీరు నిలిచి దుర్వాసన వెదజల్లుతుంది. ఈగలు, దోమలు వృద్ధి చెంది అనారోగ్యం బారిన పడుతున్నాం.

– బాప్పంగు సునిల్, బి.చందుపట్ల

అధికారులు స్పందించాలి



గ్రామంలో ప్రభుత్వ పాఠశాల పక్కన యాదవ కాలనీలో మురుగు రోడ్డుపై ప్రవహిస్తుంది. పాదచారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి మురుగు కాల్వల నిర్మాణానికి చర్యలు చేపట్టాలి.

– వీరబోయిన సైదులు, వట్టిఖమ్మంపహాడ్

గెజిట్ రద్దు చేయాలని అదనపు కలెక్టర్‌కు వినతి



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

భానుపురి (సూర్యాపేట) : వైకల్య ధ్రువీకరణ పత్రం పొందేందుకు నిబంధనలు కఠిన తరం చేస్తూ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ముసాయిదా నోటిఫికేషన్ గెజిట్‌ను రద్దు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కార్యదర్శి వీరబోయిన వెంకన్న డిమాండ్ చేశారు. దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వికలాంగుల జాతీయ వేదిక నాయకులు సోమవారం అదనపు కలెక్టర్ రాంబాబుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రైనీ ఐఏఎస్ పూజ ఖేడ్కర్‌పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వైకల్య ధ్రువీకరణ పత్రం పొందేందుకు నిబంధనలు కఠినతరం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం సరికాదన్నారు. కార్యక్రమంలో నాయకులు శిరం శెట్టి రామారావు, నాయకులు చిన్నపంగా నరసయ్య, రమేష్, వెంకట్, నాగేశ్వరరావు, అర్వి తదితరులు పాల్గొన్నారు.

సామాన్య కార్యకర్తలకు కాంగ్రెస్‌లోనే గుర్తింపు



మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకన్న

తుంగతుర్తి : సామాన్య కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలోనే గుర్తింపు లభిస్తుందని తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్టీకి చేసిన సేవలకు గుర్తింపుగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవి ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తన ఎన్నికకు సహకరించిన మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎంపీ కిరణ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలు, మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో నాయకులు అనోక్, ఉప్పుల రాంబాబు, శంకర్, అనిల్, ఆనంద్, అంజయ్య పాల్గొన్నారు.

ఉద్యమకారులను విస్మరిస్తే గుణపాఠం తప్పదు



యాత్రకు స్వాగతం పలుకుతున్న ఉద్యమకారులు

పెన్‌పహాడ్ : ఉద్యమకారులను విస్మరిస్తే ఏ ప్రభుత్వానికైనా గుణపాఠం తప్పదని మలిదశ తెలంగాణ ఉద్యమకారులు హెచ్చరించారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మలిదశ తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సూర్యాపేట నుంచి భద్రాచలం వరకు చేపట్టిన పాదయాత్ర సోమవారం మండల కేంద్రానికి చేరుకుంది. పాదయాత్రకు స్థానిక ఉద్యమకారులు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమకారులకు 250గజాల ఇంటి స్థలం, రూ .25వేలు పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉద్యమకారులు మిర్యాల వెంకటేశ్వర్లుగౌడ్, పుట్టల నాగలక్ష్మి, నకిరేకంటి మైసయ్య, నారాయణ లింగారెడ్డి, దాసరి లింగయ్య, బొల్లక సైదులు, చిత్తరంజన్, బెల్లంకొండ డాంగ్యే, నెమ్మాది వీరబాబు, కొప్పుల నగేష్, దండెంపల్లి సత్యనారాయణ, బంటు వెంకన్న ఉన్నారు.

కార్తీక మాసం చివరి సోమవారం పూజలు

సూర్యాపేట : కార్తీక మాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పలు శివాలయాల్లో సోమవారం భక్తులు అభిషేకాలు నిర్వహించారు. కాసర బాధలోని ఉమామహేశ్వర స్వామి ,విశ్వనాథ స్వామి, విద్యానగర్ చౌరస్తాలోని శ్రీ రామలింగేశ్వర స్వామి, పాత బస్టాండ్ రోడ్ లోని శ్రీ సంతోషిమాత తదితర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సంతోషిమాత దేవాలయంలో వేం చేసి ఉన్న శ్రీ సత్య సాంబశివ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. కార్తీకమాసంలో విశేషమైన శ్రీ రామా సహిత సత్య నారాయణ స్వామి వ్రతాన్ని ఆచరించారు. ఈ సందర్భంగా అన్నాభిషేకం శివలింగాకృతిలో దీపోత్సవం, ఆకాశపూజ దీప పూజలు నిర్వహించారు.





సూర్యాపేట రామలింగేశ్వర ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు, మొక్కులు చెల్లించుకుంటూ..

ఆలయాల్లో పూజలు

అర్వపల్లి: మండల పరిధిలోని పర్సాయపల్లి గ్రామ జంగాల బోడుపై ఉన్న భవాని సమేత జంగమేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం చివరి సోమవారం పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిత్య అఖండ దీపారాధన జరిపారు. కార్తీక దీపోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకుడు మోత్కూరి రాజుశర్మ పాల్గొన్నారు.

మద్దిరాల మండలంలో..

మద్దిరాల : కార్తీక మాస చివరి సోమవారాన్ని మండల వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తహసీల్దార్ అమీన్‌సింగ్, సీఐ శ్రీనివాస్‌లు మండల కేంద్రంలోని శ్రీపార్వతీరామలింగేశ్వరస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు.

అన్నారంలో సామూహిక వ్రతాలు

తుంగతుర్తి : కార్తీక మాసాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని అన్నారం గ్రామంలో చివరి సోమవారం సందర్భంగా రామాలయంలో భక్తులు సామూహిక వ్రతాలు ఆచరించారు. కార్యక్రమంలో అర్చకులు లక్ష్మణాచారి, ఈగ శ్రీనివాస్‌శ్రీదేవి, వేణుమాధవి, చిలుక రమా, పూలమ్మ, మల్లమ్మ, భాగ్యమ్మ, భక్తులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో సత్యనారాయణస్వామి వ్రతాలు

తిరుమలగిరి (తుంగతుర్తి) : కార్తీక మాసం చివరి సోమవారం మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో భక్తులు సత్యనారాయణస్వామి వ్రతాలు ఆచరించారు. అర్చకులు కిరణ్‌శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో భక్తులు శేఖర్, శ్రీనివాస్, రాంరెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.



పర్సాయపల్లిలో పూజలు చేస్తున్న భక్తులు



రామాలయంలో వ్రతాలు ఆచరిస్తున్న భక్తులు



తిరుమలగిరి: వ్రత పూజల్లో పాల్గొన్న భక్తులు

ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన



రామచంద్రపురంలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ అమీన్‌సింగ్



దిర్శనపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీనివాసరావు

అర్వపల్లి: పర్సాయపల్లిలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఎంపీడీఓ ఎం.సత్యనారాయణరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో గిర్దావర్ పాటి వెంకట్‌రెడ్డి, సీసీ పద్మావతి, కేంద్రం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కాంటాలను వేగవంతం చేయాలి

మద్దిరాల : కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కాంటాలను వేగవంతం చేయాలని తహసీల్దార్ అమీన్ సింగ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. కేంద్రాల్లో ఏలాంటి సమస్యలు వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

నూతనకల్ : ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని తహసీల్దార్ ఎం. శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని లింగంపల్లి, దిర్శనపలి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టి తేమ శాతం వచ్చే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సునిత, ఆర్ఐ హసన్, పాల్గొన్నారు.

దేశవ్యాప్త నిరసనలో పాల్గొనాలని పిలుపు



పాతసూర్యాపేటలో రైతులతో మాట్లాడుతున్న నాయకులు

ఆత్మకూర్ (ఎస్)(సూర్యాపేట) : కేంద్రంలోని ప్రభుత్వ రైతు, కార్మిక వ్యతిరేక విధానాలపై దేశ వ్యాప్తంగా మంగళవారం జరిగే నిరసనలో పాల్గొనాలని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య నాయకులు సామ నర్సిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని పాతసూర్యాపేట గ్రామంలో ఏఐకేఎంఎస్, ఐఎఫ్‌టీయూల ఆధ్వర్యంలో స్థానిక ఐకేపీ సెంటర్‌లో రైతులతో మాట్లాడారు. కార్యక్రమంలో రైతులు, కార్మికులు తండా వెంకటయ్య, చంద్రారెడ్డి, రాములు, వెంకన్న, ముత్తయ్య, సైదులు, వీరారెడ్డి, రవీందర్‌రెడ్డి, కిష్టయ్య, లింగారెడ్డి, రమేష్, మోహన్‌రెడ్డి, బుచ్చమ్మ పాల్గొన్నారు.

నిరసన ర్యాలీ కరపత్రాలు ఆవిష్కరణ

నూతనకల్ : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు ప్రజా వ్యతిరేక విధానాలపై మంగళవారం జిల్లా కేంద్రంలో చేపట్టే నిరసన బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ సభ్యుడు సుంకిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. సోమవారం మండల కేంద్రంలో నిరసన ర్యాలీ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు గడ్డం పాపయ్య, దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి, బండారు కృష్ణారెడ్డి, పూజల కోటయ్య, కనకటి వెంకన్న, జక్కుల లింగయ్య పాల్గొన్నారు.

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి



యూనియన్ బ్యాంకు ప్రారంభోత్సవంలో పాల్గొన్న సుధాకర్ గ్రూప్స్ అధినేత మీలా మహదేవ్, అధికారులు

సూర్యాపేట : జిల్లా కేంద్రంలో యూనియన్ బ్యాంకు అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ పారిశ్రామిక వేత్త, సుధాకర్ గ్రూప్స్ అధినేత మీలా మహదేవ్ అన్నారు. సోమవారం నూతన భవనంలోకి మార్చిన ఎంజీ రోడ్డు యూనియన్ బ్యాంకు బ్రాంచిని ఆయన ప్రారంభించి మాట్లాడారు. బ్యాంకు అధికారులు ప్రభుత్వాలు అందించే సబ్సిడీ రుణాలపై అవగాహన కల్పించాలన్నారు. యూనియన్ బ్యాంకు ఎంజీ రోడ్డు బ్రాంచిని అందరికీ అందుబాటులో ఉండేలా పట్టణ నడిబొడ్డుకు మార్చడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు రీజినల్ హెడ్ ఎ.హనుమంతరెడ్డి, ఏజీఎంలు టి.సర్వేష్, ఎస్.సుధాకర్‌రావు, బ్రాంచి హెడ్ బి.లక్ష్మీజీలతో పాటు బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

సూర్యాపేటటౌన్ : తెలంగాణ స్పోర్ట్స్ కరాటే డు అసోసియేషన్(టీఎస్ కేడీఏ) జిల్లా నూతన కార్యవర్గాన్ని సోమవారం స్థానికంగా జరిగిన సమావేశంలో ఎన్నుకున్నట్టు కార్యవర్గ సభ్యులు తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ ఎ.రవిబాబు, ఉపాధ్యక్షుడిగా షేక్ తాహర్ పాషా, లీగల్ అడ్వైజర్‌గా జి.అశోక్, ప్రధాన కార్యదర్శిగా షేక్ సయ్యద్, కోశాధికారిగా షేక్ సయ్యద్ ఖాసీం, జాయింట్ సెక్రటరీగా ఎస్‌డి రియాజుద్దీన్, మాధవిలత, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రామాంజిరెడ్డి, సైదులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా బి.విజయ్, ముఫ్తీ అక్రార్ లు ఎన్నికయ్యారు.

కొనసాగుతున్న డాటా ఎంట్రీ



డాటా ఎంట్రీని పరిశీలిస్తున్న ఆర్డీఓ

అర్వపల్లి: సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే వివరాలను ఆన్‌లైన్ చేసే కార్యక్రమం కొనసాగుతుంది. సోమవారం సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవరావు డాటా ఎంట్రీని పరిశీలించారు. తప్పులు దొర్లకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, ఎంపీఓ గోపి పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

అర్వపల్లి(నాగారం) : రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నాగారం ఎస్ఐ ఎం.ఐలయ్య కోరారు. సోమవారం మండల కేంద్రంలోని సూర్యాపేట–జనగాం జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, వాహనం రిజిస్ట్రేషన్ కాగితాలు కలిగి ఉండాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపినా, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది వీరన్న తదితరులు పాల్గొన్నారు.



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ ఐలయ్య

మట్టపల్లిలో నిత్యకల్యాణం

మఠంపల్లి : మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ ప్రహ్లాద యోగానంద శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కల్యాణాన్ని అర్చకులు సోమవారం విశేషంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని, అమ్మవార్లను అలంకరించి ఎదుర్కోళ్ల మహోత్సవ సంవాదం రక్తికట్టించారు. అనంతరం కల్యాణ తంతు పూర్తి చేశారు. శివాలయంలో శ్రీపార్వతీరామలింగేశ్వరస్వామికి ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూర్రు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈవో నవీన్‌కుమార్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, ఫణి భూషణ మంగాచార్యులు, ఆంజనేయాచార్యులు, మార్తి దుర్గాప్రసాద్‌శర్మ, సీతారామాచార్యులు, సుబ్రహ్మణ్యం, భక్తులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నూతనకల్ : రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధసుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని బక్కహేమ్లా తండాలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్న రకం ధాన్యం కొనుగోళు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో రైతులు గుగులోతు దామోదర్‌నాయక్, కృష్ణ, లకుపతి, దామోదర్ నాయక్, రవి, బాల్‌సింగ్, మోహన్ పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధ

మృతుడి కుటుంబానికి పరామర్శ



నివాళులర్పిస్తున్న తూముల భుజంగరావు

పెన్‌పహాడ్ : మండల కేంద్రానికి చెందిన ఒగ్గు భిక్షం ఆదివారం విద్యుత్ స్తంభం పైనుంచి పడి మృతిచెందాడు. టీపీసీసీ కార్యదర్శి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తూముల భుజంగరావు అతడి మృతదేహాన్ని సోమవారం సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు, ఒగ్గు వెంకన్న, సుధాకర్, ఒగ్గు వెంకన్న, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజాపాలనపై కళా ప్రదర్శన

కోదాడరూరల్ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా కోదాడ మండలంలోని కాపుగల్లు, నల్లబండగూడెంలో ప్రజాపాలనపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు సోమవారం కళా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకు గ్యాస్ సిలిండర్, రైతు భరోసా, రుణమాఫీ, ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాంచందర్‌రావు, పాండురంగన్న, కార్యదర్శులు వెంకటనారాయణ, అరుణకుమారి, టీం లీడర్ ఈర్ల సాయి, గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు, శ్రీకాంత్, శంకర్, ఉపేందర్ తదితరులు ఉన్నారు.



కాపుగల్లులో ప్రదర్శన నిర్వహిస్తున్న కళాకారులు

మాలలు నిగ్గదీసి అడిగే సమయమిదే

హుజూర్‌నగర్ : వర్గీకరణపై మాలలు నిగ్గదీసి అడిగే సమయం ఆసన్నమైందని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ డి.బాబురావు అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లోని టౌన్ హాల్‌లో ఆ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్, పీవీరావు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మండలం మహిళా అధ్యక్షురాలిగా శ్రీనివాసపురంనకు చెందిన మీసాల స్రవంతిని నియమిస్తూ నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘ నాయకుల్లు బెంజిమెన్, రాములు, రాము, పున్నయ్య, చప్పిడి సావిత్రి, అరుణ్, నరసయ్య, రాజు, వెంకన్న, ప్రవీణ్, వినోద్, పెంటయ్య, యువకులు పాల్గొన్నారు.

మురుగు శుభ్రం చేయించాలి

అర్వపల్లి: అర్వపల్లిలోని జాజిరెడ్డిగూడెం రూట్లో ఉన్న మురుగు కాల్వను శుభ్రం చేయించాలని స్థానికులు సోమవారం అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కాల్వ మట్టితో నిండి మురుగు నీరు పేరుకపోయి దోమలకు నిలయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమలు వ్యాప్తి చెంది ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. వెంటనే కాల్వను శుభ్రం చేయించి మురుగు నీరు నిలువకుండా చూడాలని కోరారు.

గ్రామాన్ని సందర్శించి.. అవగాహన కల్పించి

గరిడేపల్లి : గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్‌లోని మల్లారెడ్డి యూనివర్సిటీకి చెందిన బీఎస్సీ వ్యవసాయ డిగ్రీ కోర్సు విద్యార్థినులు సోమవారం మండలంలోని గడ్డిపల్లి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామీణ వ్యవసాయ విధానాలు, స్థితిగతులను రైతులను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులతో ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని గ్రామ పటం, వెన్ డయాగ్రమ్ పైచార్ట్, చిత్రాలను ప్రదర్శించి పరిష్కార మార్గాలు చూపించారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త సీహెచ్ నరేష్, ఎ. నరేష్, వ్యవసాయ విద్యార్థినులు గీతిక, హిరణ్మయి, హరిణి, కృష్ణవేణి, నందిని పాల్గొన్నారు.